*The apostle proves the resurrection of Christ from the dead. (1-11)* Moreover, brethren, I declare unto you the gospel which I preached unto you, which also ye have received, and wherein ye stand; *2* By which also ye are saved, if ye keep in memory what I preached unto you, unless ye have believed in vain. *3* For I delivered unto you first of all that which I also received, how that Christ died for our sins according to the scriptures; *4* And that he was buried, and that he rose again the third day according to the scriptures: *5* And that he was seen of Cephas, then of the twelve: *6* After that, he was seen of above five hundred brethren at once; of whom the greater part remain unto this present, but some are fallen asleep. *7* After that, he was seen of James; then of all the apostles. *8* And last of all he was seen of me also, as of one born out of due time. *9* For I am the least of the apostles, that am not meet to be called an apostle, because I persecuted the church of God. *10* But by the grace of God I am what I am: and his grace which was bestowed upon me was not in vain; but I laboured more abundantly than they all: yet not I, but the grace of God which was with me. *11* Therefore whether it were I or they, so we preach, and so ye believed.





## 15వ అధ్యాయము

### మృతుల పునరుత్థానము

మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియ పరచుచున్నాను. 2 మీరు దానిని అంగీకరించితిరి, దానియందే నిలిచియున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనే గాని, నేను ఏ ఉపదేశ రూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొని యున్నయెడల ఆ సువార్త వలననే మీరు రక్షణపొందువారై యుందురు. 3 నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను. 4 లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను 5 ఆయన కేఫాకును తరువాత పన్నెండుగురికిని కనబడెను. 6 అటుపిమ్మట ఐదువందలకు ఎక్కువైన సహోదరులకు ఒక్క సమయమందే కనబడెను. వీరిలో అనేకులు ఇప్పటి వరకు నిలిచియున్నారు, కొందరు నిద్రించిరి. 7 తరువాత ఆయన యాకోబుకును, అటుతరువాత అపొస్తలులకందరికిని కనబడెను. 8 అందరికి కడపట ఆ కాలమందు పుట్టినట్టున్న నాకును కనబడెను. 9 ఏలయనగా నేను ఆ అపొస్తలులందరిలో తక్కువ వాడను. దేవుని సంఘమును హింసించినందున అపొస్తలుడనబడుటకు యోగ్యుడను కాను. 10 అయినను నేనేమైయున్నానో అది దేవుని కృపవలననే అయియున్నాను. మరియు నాకు అనుగ్రహింపబడిన ఆయన కృప నిష్ఫలము కాలేదు గాని, వారందరికంటె నేనెక్కువగా ప్రయాసపడితిని. ప్రయాసపడినది నేను కాను, నాకు తోడైయున్న దేవుని కృపయే. 11 నేనైననేమి, వారైననేమి, ఆలాగుననే మేము ప్రకటించుచున్నాము, ఆలాగుననే మీరును విశ్వసించితిరి.

*The word resurrection, usually points out our existence beyond the grave. Of the apostle's doctrine not a trace can be found in all the teaching of philosophers. The doctrine of Christ's death and resurrection, is the foundation of Christianity. Remove this, and all our hopes for eternity sink at once. And it is by holding this truth firm, that Christians stand in the day of trial, and are kept faithful to God. We believe in vain, unless we keep in the faith of the gospel. This truth is confirmed by Old Testament prophecies; and many saw Christ after he was risen.*

*Those answered who deny the resurrection of the body. (12-19)* Now if Christ be preached that he rose from the dead, how say some among you that there is no resurrection of the dead? *13* But if there be no resurrection of the dead, then is Christ not risen: *14* And if Christ be not risen, then is our preaching vain, and your faith is also vain. *15* Yea, and we are found false witnesses of God; because we have testified of God that he raised up Christ: whom he raised not up, if so be that the dead rise not. *16* For if the dead rise not, then is Christ not raised: *17* And if Christ be not raised, your faith is vain; ye are yet in your sins. *18* Then they also which are fallen asleep in Christ are perished. *19* If in this life only we have hope in Christ, we are of all men most miserable.

12 క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడని ప్రకటింపబడుచుండగా మీలో
కొందరు – మృతుల పునరుత్థానము లేదని ఏల చెప్పుచున్నారు? 13 మృతుల పునరుత్థానము
లేనియెడల, క్రీస్తు కూడ లేపబడి యుండలేదు. 14 మరియు క్రీస్తు లేపబడి యుండనియెడల
మేము చేయు ప్రకటన వ్యర్థమే. మీ విశ్వాసమును వ్యర్థమే. 15 దేవుడు క్రీస్తును లేపెనని,
ఆయనను గూర్చి మేము సాక్ష్యము చెప్పి యున్నాము గదా? మృతులు లేపబడని యెడల
దేవుడాయనను లేపలేదు గనుక మేమును దేవుని విషయమై అబద్ధపు సాక్ష్యులముగా
అగపడుచున్నాము. 16 మృతులు లేపబడని యెడల క్రీస్తు కూడ లేపబడ లేదు. 17 క్రీస్తు
లేపబడని యెడల మీ విశ్వాసము వ్యర్థమే, మీరింకను మీ పాపములలోనే యున్నారు.
18 అంతేకాదు, క్రీస్తు నిద్రించిన వారును నశించిరి. 19 ఈ జీవితకాలము మట్టుకే మనము
క్రీస్తునందు నిరీక్షించువారమైనయెడల మనుష్యులందరి కంటె దౌర్భాగ్యులమై యుందుము.

*Having shown that Christ was risen, the apostle answers those who said there would be no resurrection. There had been no justification, or salvation, if Christ had not risen. And must not faith in Christ be vain, and of no use, if he is still among the dead? The proof of the resurrection of the body is the resurrection of our Lord. Even those who died in the faith, had perished in their sins, if Christ had not risen. All who believe in Christ, have hope in him, as a Redeemer; hope for redemption and salvation by him; but if there is no resurrection, or future recompence, their hope in him can only be as to this life.*

*The resurrection of believers to eternal life. (20-34)* But now is
Christ risen from the dead, and become the firstfruits of them that
slept. *21* For since by man came death, by man came also the
resurrection of the dead. *22* For as in Adam all die, even so in Christ
shall all be made alive. *23* But every man in his own order: Christ the
firstfruits; afterward they that are Christ's at his coming. *24* Then
cometh the end, when he shall have delivered up the kingdom to God,
even the Father; when he shall have put down all rule and all authority
and power. *25* For he must reign, till he hath put all enemies under
his feet. *26* The last enemy that shall be destroyed is death. *27* For he
hath put all things under his feet. But when he saith all things are put
under him, it is manifest that he is excepted, which did put all things
under him. *28* And when all things shall be subdued unto him, then
shall the Son also himself be subject unto him that put all things
under him, that God may be all in all. *29* Else what shall they do
which are baptized for the dead, if the dead rise not at all? why are
they then baptized for the dead? *30* And why stand we in jeopardy
every hour? *31* I protest by your rejoicing which I have in Christ Jesus
our Lord, I die daily. *32* If after the manner of men I have fought with
beasts at Ephesus, what advantageth it me, if the dead rise not? let us
eat and drink; for to morrow we die. *33* Be not deceived: evil
communications corrupt good manners. *34* Awake to righteousness,
and sin not; for some have not the knowledge of God: I speak this to
your shame



25



20 ఇప్పుడైతే నిద్రించిన వారిలో ప్రథమ ఫలముగా క్రీస్తు మృతులలో నుండి లేపబడి
యున్నాడు. 21 మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల
పునరుత్థానమును కలిగెను. 22 ఆదామునందు అందరు ఏలాగు మృతిపొంది యున్నారో,
ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రతికింపబడుదురు. 23 ప్రతివాడును తన తన వరుసలోనే
బ్రతికింపబడును, ప్రథమ ఫలము క్రీస్తు; తరువాత క్రీస్తు వచ్చినప్పుడు ఆయన వారు బ్రతికింప
బడుదురు. 24 అటు తరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును
బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును. అప్పుడు అంతము
వచ్చును. 25 ఎందుకనగా, తన శత్రువులనదరిని తన పాదముల క్రింద ఉంచువరకు
ఆయన రాజ్య పరిపాలన చేయుచుండవలెను. 26 కడపట నశింపచేయబడు శత్రువు
మరణము. 27 దేవుడు సమస్తమును, క్రీస్తు పాదముల క్రింద లోపరచియుంచెను. సమస్తమును
లోపరచబడియున్నదని చెప్పినప్పుడు ఆయనకు సమస్తమును లోపరచినవాడు తప్ప,
సమస్తమును లోపరచబడి యున్నదను సంగతి విశదమే. 28 మరియు సమస్తమును ఆయనకు
లోపరచబడినప్పుడు దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము కుమారుడు తనకు సమస్తమును
లోపరచిన దేవునికి తానే లోబడును. 29 ఇట్లు కానియెడల మృతులకొరకై బాప్తిస్మము
పొందు వారేమి చేతురు ? మృతులే మాత్రమును లేపబడనియెడల మృతుల కొరకు వారు
బాప్తిస్మము పొందనేల ? 30 మరియు మేము గడియ గడియకు ప్రాణ భయముతో నుండనేల?
31 సహోదరులారా, మన ప్రభువైన క్రీస్తుయేసునందు మిమ్మును గూర్చి నాకు కలిగియున్న
అతిశయము తోడు – నేను దినదినమును చనిపోవుచున్నాను అని చెప్పుదును. 32 మనుష్య
రీతిగా నేను ఎఫెసులో మృగములతో పోరాడినయెడల నాకు లాభమేమి ? మృతులు లేపబడని
యెడల, రేపు చనిపోవుదుము గనుక తిందము, త్రాగుదము. 33 మోసపోకుడి. దుష్ట
సాంగత్యము మంచి నడవడికను చెరుపును. 34 నీతి ప్రవర్తన గలవారై మేల్కొని, పాపము
చేయకుడి, దేవుని గూర్చిన జ్ఞానము కొందరికి లేదు. మీకు సిగ్గు కలుగుటకై ఇట్లు చెప్పుచున్నాను.

*All that are by faith united to Christ, are by his resurrection assured of their own. As through the sin of the first Adam, all men became mortal, because all had from him the same sinful nature, so, through the resurrection of Christ, shall all who are made to partake of the Spirit, and the spiritual nature, revive, and live for ever. There will be an order in the resurrection. Christ himself has been the first-fruits; at his coming, his redeemed people will be raised before others; at the last the wicked will rise also. Then will be the end of this present state of things. Let us not be joined with ungodly men; but warn all around us, especially children and young persons, to shun them as a pestilence. Let us awake to righteousness, and not sin.*

*Objections against it answered. (35-50)* But some man will say,
How are the dead raised up? and with what body do they come?
*36* Thou fool, that which thou sowest is not quickened, except it die:
*37* And that which thou sowest, thou sowest not that body that shall
be, but bare grain, it may chance of wheat, or of some other grain:
*38* But God giveth it a body as it hath pleased him, and to every seed

his own body. *39* All flesh is not the same flesh: but there is one kind
of flesh of men, another flesh of beasts, another of fishes, and another
of birds. *40* There are also celestial bodies, and bodies terrestrial: but
the glory of the celestial is one, and the glory of the terrestrial is another.
*41* There is one glory of the sun, and another glory of the moon, and
another glory of the stars: for one star differeth from another star in
glory. *42* So also is the resurrection of the dead. It is sown in corruption;
it is raised in incorruption: *43* It is sown in dishonour; it is raised in
glory: it is sown in weakness; it is raised in power: *44* It is sown a
natural body; it is raised a spiritual body. There is a natural body, and
there is a spiritual body. *45* And so it is written, The first man Adam
was made a living soul; the last Adam was made a quickening spirit.
*46* Howbeit that was not first which is spiritual, but that which is
natural; and afterward that which is spiritual. *47* The first man is of
the earth, earthy: the second man is the Lord from heaven. *48* As is
the earthy, such are they also that are earthy: and as is the heavenly,
such are they also that are heavenly. *49* And as we have borne the
image of the earthy, we shall also bear the image of the heavenly.
*50* Now this I say, brethren, that flesh and blood cannot inherit the
kingdom of God; neither doth corruption inherit incorruption.

35 అయితే మృతులేలాగు లేతురు ? వారెట్టి శరీరముతో వత్తురని ఒకడు అడుగును.
36 ఓ అవివేకీ, నీవు విత్తునది చచ్చితేనేగాని బ్రతికింపబడదు గదా? 37 నీవు విత్తుదానిని
చూడగా అది గోధుమ గింజయైనను సరే, మరి ఏ గింజయైనను సరే, వట్టి గింజనే విత్తుచున్నావు
గాని, పుట్టబోవు శరీరమును విత్తుట లేదు. 38 అయితే దేవుడే తన చిత్త ప్రకారము నీవు
విత్తిన దానికి శరీరమిచ్చుచున్నాడు, మరియు ప్రతి విత్తనమునకు దాని దాని శరీరము
ఇచ్చుచున్నాడు. మాంసమంతయు ఒక విధమైనది కాదు. 39 మనుష్య మాంసము వేరు,
మృగ మాంసము వేరు, పక్షి మాంసము వేరు, చేప మాంసము వేరు. 40 మరియు ఆకాశ
వస్తురూపములు కలవు, భూ వస్తురూపములు కలవు; ఆకాశ వస్తు రూపముల మహిమ
వేరు, భూవస్తు రూపములు కలవు. 41 సూర్యుని మహిమ వేరు, చంద్రుని మహిమ వేరు,
నక్షత్రముల మహిమ వేరు. మహిమను బట్టి ఒక నక్షత్రమునకును, మరియొక నక్షత్రమునకును
భేదము కలదు గదా ? 42 మృతుల పునరుత్థానమును ఆలాగే. శరీరము క్షయమైనదిగా
విత్తబడి అక్షయమైనదిగా లేపబడును. 43 ఘన హీనమైనదిగా విత్తబడి మహిమ గలదిగా
లేపబడును; బలహీనమైనదిగా విత్తబడి బలమైనదిగా లేపబడును. 44 ప్రకృతి సంబంధమైన
శరీరముగా విత్తబడి ఆత్మ సంబంధమైన శరీరముగా లేపబడును. ప్రకృతి సంబంధమైన
శరీరమున్నది గనుక ఆత్మ సంబంధమైన శరీరము కూడ ఉన్నది. 45 ఇందు విషయమై, –
– ఆదామను మొదటి మనుష్యుడు జీవించు ప్రాణి ఆయెనని వ్రాయబడియున్నది. కడపటి
ఆదాము జీవింప చేయు ఆత్మ ఆయెను. 46 ఆత్మ సంబంధమైనది మొదట కలిగినది గాదు,
పకృతి సంబంధమైనదే మొదట కలిగినది; తరువాత ఆత్మ సంబంధమైనది. 47 మొదటి
మనుష్యుడు భూసంబంధియై మంటి నుండి పుట్టినవాడు. రెండవ మనుష్యుడు
పరలోకమునుండి వచ్చిన వాడు. 48 మంటినుండి పుట్టిన వాడెట్టివాడో మంటినుండి
పుట్టినవారును అట్టివారే. పరలోక సంబంధి ఎట్టివాడో పరలోక సంబంధులును అట్టివారే.





మొదటి కొరింథీ. 15వ అధ్యాయము

49 మరియు మనము మంటి నుండి పుట్టిన వాని పోలికను ధరించిన ప్రకారము పరలోక
సంబంధి పోలికయు ధరింతుము. 50 సహోదరులారా, నేను చెప్పునది ఏమనగా రక్త
మాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొననేరవు. క్షయత అక్షయతను
స్వతంత్రించుకొనదు.

*How are the dead raised up? that is, by what means? How can they be raised? As to the bodies which shall rise. Will it be with the like shape, and form, and stature, and members, and qualities? The former objection is that of those who opposed the doctrine, the latter of curious doubters. To the first the answer is, This was to be brought about by Divine power; that power which all may see does somewhat like it, year after year, in the death and revival of the corn. It is foolish to question the Almighty power of God to raise the dead, when we see it every day quickening and reviving things that are dead. To the second inquiry; The grain undergoes a great change; and so will the dead, when they rise and live again. The seed dies, though a part of it springs into new life, though how it is we cannot fully understand. The works of creation and providence daily teach us to be humble, as well as to admire the Creator's wisdom and goodness. There is a great variety among other bodies, as there is among plants. There is a variety of glory among heavenly bodies. The bodies of the dead, when they rise, will be fitted for the heavenly bodies. The bodies of the dead, when they rise, will be fitted for the heavenly state; and there will be a variety of glories among them. Burying the dead, is like committing seed to the earth, that it may spring out of it again. Nothing is more loathsome than a dead body. But believers shall at the resurrection have bodies, made fit to be for ever united with spirits made perfect. To God all things are possible. He is the Author and Source of spiritual life and holiness, unto all his people, by the supply of his Holy Spirit to the soul; and he will also quicken and change the body by his Spirit. The dead in Christ shall not only rise, but shall rise thus gloriously changed. The bodies of the saints, when they rise again, will be changed. They will be then glorious and spiritual bodies, fitted to the heavenly world and state, where they are ever afterwards to dwell. The human body in its present form, and with its wants and weaknesses, cannot enter or enjoy the kingdom of God. Then let us not sow to the flesh, of which we can only reap corruption. And the body follows the state of the soul. He, therefore, who neglects the life of the soul, casts away his present good; he who refuses to live to God, squanders all he has.*

*The mystery of the change that will be made on those living at
Christ's second coming. (51-54) The believer's triumph over death and
the grave, An exhortation to diligence. (55-58)* Behold, I shew you a
mystery; We shall not all sleep, but we shall all be changed, *52* In a
moment, in the twinkling of an eye, at the last trump: for the trumpet
shall sound, and the dead shall be raised incorruptible, and we shall
be changed. *53* For this corruptible must put on incorruption, and
this mortal must put on immortality. *54* So when this corruptible shall
have put on incorruption, and this mortal shall have put on immortality,
then shall be brought to pass the saying that is written, Death is
swallowed up in victory. *55* O death, where is thy sting? O grave, where
is thy victory? *56* The sting of death is sin; and the strength of sin is
the law. *57* But thanks be to God, which giveth us the victory through
our Lord Jesus Christ. 58 Therefore, my beloved brethren, be ye

stedfast, unmoveable, always abounding in the work of the Lord, forasmuch as ye know that your labour is not in vain in the Lord.

51 ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మనమందరము నిద్రించము గాని
నిమిషములో, ఒక రెప్పపాటున, కడబూర మ్రోగ గానే మనమందరము మార్పు పొందుదుము.
52 బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు
పొందుదుము. 53 క్షయమైన ఈ శరీరము అక్షయతను ధరించుకొన వలసియున్నది.
మర్త్యమైన ఈ శరీరము అమర్త్యతను ధరించుకొన వలసియున్నది. 54 ఈ క్షయమైనది
అక్షయతను ధరించుకొనినప్పుడు, ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనినప్పుడు–
విజయమందు మరణము మ్రింగివేయబడెను అని వ్రాయబడెను అని వ్రాయబడిన వాక్యము
నెరవేరును 55 ఓ మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ? 56 మరణపు
ముల్లు పాపము; పాపముకున్న బలము ధర్మశాస్త్రమే. 57 అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు
మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక.
58 కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని
యెరిగి, స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధినందు ఎప్పటికిని ఆసక్తులునై
యుండుడి.

*All the saints should not die, but all would be changed. In the gospel, many truths, before hidden in mystery, are made known. Death never shall appear in the regions to which our Lord will bear his risen saints. Therefore let us seek the full assurance of faith and hope, that in the midst of pain, and in the prospect of death, we may think calmly on the horrors of the tomb; assured that our bodies will there sleep, and in the mean time our souls will be present with the Redeemer. Sin gives death all its hurtful power. The sting of death is sin; but Christ, by dying, has taken out this sting; he has made atonement for sin, he has obtained remission of it. The strength of sin is the law. None can answer its demands, endure its curse, or do away his own transgressions. Hence terror and anguish. And hence death is terrible to the unbelieving and the impenitent.*

## 1 CORINTHIANS 16

*A collection for the poor at Jerusalem. (1-9)* Now concerning the collection for the saints, as I have given order to the churches of Galatia, even so do ye. *2* Upon the first day of the week let every one of you lay by him in store, as God hath prospered him, that there be no gatherings when I come. *3* And when I come, whomsoever ye shall approve by your letters, them will I send to bring your liberality unto Jerusalem. *4* And if it be meet that I go also, they shall go with me. 5 Now I will come unto you, when I shall pass through Macedonia: for I do pass through Macedonia. *6* And it may be that I will abide, yea, and winter with you, that ye may bring me on my journey whithersoever I go. *7* For I will not see you now by the way; but I trust to tarry a while with you, if the Lord permit. *8* But I will tarry at Ephesus until Pentecost. *9* For a great door and effectual is opened unto me, and there are many adversaries





## 16వ అధ్యాయము

### యెరూషలేములోని బీదలకొరకైన చందా

పరిశుద్ధుల కొరకైన చందా విషయమైతే నేను గలతీయ సంఘములకు నియమించిన
ప్రకారము మీరును చేయుడి. 2 నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండా ప్రతి
ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది, తనయొద్ద కొంత సొమ్ము నిలువ
జేయవలెను. 3 నేను వచ్చినప్పుడు మీరెవరిని యోగ్యులని ఎంచి పత్రికలిత్తురో, వారి చేత
మీ ఉపకారద్రవ్యమును యెరూషలేమునకు పంపుదును. 4 నేను కూడ వెళ్ళుట యుక్తమైన
యెడల వారు నాతో కూడ వత్తురు.

### స్వకీయ విషయములు – వీడుకోలు

5 అయితే మాసిదోనియలో సంచారమునకు వెళ్ళ నుద్దేశించుచున్నాను గనుక
మాసిదోనియలో సంచారమునకు వెళ్ళినప్పుడు మీయొద్దకు వచ్చెదను. 6 అప్పుడు మీ యొద్ద
కొంత కాలము ఆగవచ్చును, ఒకవేళ శీతకాలమంతయు గడుపుదును. అప్పుడు నేను వెళ్ళెడి
స్థలమునకు మీరు నన్ను సాగనంపవచ్చును. 7 ప్రభువు సెలవైతే మీయొద్ద కొంత కాలముండ
నిరీక్షించుచున్నాను గనుక, 8 ఇప్పుడు మార్గములో మిమ్మును చూచుటకు నాకు మనస్సులేదు,
9 కార్యానుకూలమైన మంచి సమయము నాకు ప్రాప్తించి యున్నది; మరియు ఎదిరించువారు
అనేకులున్నారు గనుక, పెంతెకోస్తు వరకు ఎఫెసులో నిలిచియుందును.

*The good examples of other Christians and churches should rouse us. It is good to lay up in store for good uses. Those who are rich in this world, should be rich in good works, 1 timothy 6:17,18 . The diligent hand will not make rich, without the Divine blessing, proverbs 10:4,22 . And what more proper to stir us up to charity to the people and children of God, than to look at all we have as his gift? Works of mercy are real fruits of true love to God, and are therefore proper services on his own day.*

*Timothy and Apollos commended. (10-12)* Now if Timotheus come, see that he may be with you without fear: for he worketh the work of the Lord, as I also do. *11* Let no man therefore despise him: but conduct him forth in peace, that he may come unto me: for I look for him with the brethren. *12* As touching our brother Apollos, I greatly desired him to come unto you with the brethren: but his will was not at all to come at this time; but he will come when he shall have convenient time.

10 తిమోతి వచ్చిన యెడల అతడు మీయొద్ద నిర్భయుడై యుండునట్లు చూచుకొనుడి.
నావలెనే అతడు ప్రభువు పని చేయుచున్నాడు. 11. గనుక ఎవడైనను అతనిని తృణీకరింపవద్దు.
నా యొద్దకు వచ్చుటకు అతనిని సమాధానముతో సాగనంపుడి; అతడు సహోదరులతో
కూడ వచ్చునని ఎదురుచూచుచున్నాను. 12 సహోదరుడైన అపొల్లోను గూర్చిన
సంగతియేమనగా, అతడీ సహోదరులతో కూడా మీ యొద్దకు వెళ్ళవలెనని నేనతనిని చాల
బతిమాలుకొంటిని గాని, ఇప్పుడు వచ్చుటకు అతనికి ఎంత మాత్రమును మనస్సు లేదు,
వీలైనప్పుడు అతడు వచ్చును.

*Timothy came to do the work of the Lord. Therefore to vex his spirit, would be to grieve the Holy Spirit; to despise him, would be to despise Him that sent him. Those who work the work of the Lord, should be treated with tenderness and respect. Faithful ministers will not be jealous of each other. It becomes the ministers of the gospel to show concern for each other's reputation and usefulness.*

*Exhortation to watchfulness in faith and love. (13-18)* Watch ye, stand fast in the faith, quit you like men, be strong. *14* Let all your things be done with charity. *15* I beseech you, brethren, (ye know the house of Stephanas, that it is the firstfruits of Achaia, and that they have addicted themselves to the ministry of the saints,) *16* That ye submit yourselves unto such, and to every one that helpeth with us, and laboureth. *17* I am glad of the coming of Stephanas and Fortunatus and Achaicus: for that which was lacking on your part they have supplied. *18* For they have refreshed my spirit and yours: therefore acknowledge ye them that are such

13 మెలకువగా నుండుడి. విశ్వాసమందు నిలకడగా నుండుడి. పౌరుషము గలవారై
యుండుడి, బలవంతులై యుండుడి. 14 మీరు చేయు కార్యములన్నియు ప్రేమతో చేయుడి.
15 స్తెఫను ఇంటివారు అకయ యొక్క ప్రథమ ఫలమై యున్నారనియు, వారు పరిశుద్ధులకు
పరిచర్య చేయుటకు తమ్మును తాము అప్పగించుకొని యున్నారనియు మీకు తెలియును.
16 కాబట్టి సహోదరులారా, అట్టివారికిని పనిలో సహాయము చేయుచు ప్రయాసపడుచు
నుండు వారికందరికిని మీరు విధేయులై యుండవలెనని మిమ్మును బతిమాలుకొను చున్నాను.
17 స్తెఫను, ఫొర్మూనాతు అకాయికు అను వారు వచ్చినందున సంతోషించుచున్నాను.
18 మీరు లేని కొరతను వీరు నాకు తీర్చి నా ఆత్మకును మీ ఆత్మకును సుఖము కలుగజేసిరి
గనుక అట్టి వారిని సన్మానించుడి.

*A Christian is always in danger, therefore should ever be on the watch. He should be fixed in the faith of the gospel, and never desert or give it up. By this faith alone he will be able to keep his ground in an hour of temptation. Christians should be careful that charity not only reigns in their hearts, but shines in their lives.*

*Christian salutations. (19-24)* The churches of Asia salute you. Aquila and Priscilla salute you much in the Lord, with the church that is in their house. *20* All the brethren greet you. Greet ye one another with an holy kiss. *21* The salutation of me Paul with mine own hand. *22* If any man love not the Lord Jesus Christ, let him be Anathema Maranatha. *23* The grace of our Lord Jesus Christ be with you. *24* My love be with you all in Christ Jesus. Amen.

19 ఆసియలోని సంఘముల వారు మీకు వందనములు చెప్పుచున్నారు. 20 అకుల
ప్రిస్కిల్ల అనువారును, వారి ఇంటనున్న సంఘమును, ప్రభువునందు మీకు అనేక వందనములు
చెప్పుచున్నారు. సహోదరులందరు మీకు వందనములు చెప్పుచున్నారు. పవిత్రమైన ముద్దు
పెట్టుకొని మీరు ఒకరికి ఒకరు వందనములు చేసుకొనుడి. 21 పౌలను నేను నా చేతితోనే
వందన వచనము వ్రాయుచున్నాను. 22 ఎవడైను ప్రభువును ప్రేమింపకుంటే వాడు
శపింపబడును గాక; ప్రభువు వచ్చుచున్నాడు. 23 ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడైయుండును
గాక. 24 క్రీస్తుయేసు నందలి నా ప్రేమ మీ అందరితో ఉండును గాక. ఆమేన్.





## అపొస్తలుడైన పౌలు

# కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక

ఈ పత్రిక కూడా అపొస్తలుడైన పౌలుచే వ్రాయబడినదిగా నిశ్చయించబడినది. దీనిని పౌలు కొరింథీ సంఘమును ఉద్దేశించి వ్రాసాడు. అపొస్తలుల అధికారమును, వారి పరిచర్యను దృఢపరచుచు అబద్ధ బోధలను ఖండించుచు వ్రాసిన పత్రిక ఇది. పౌలు ఈ పత్రికను మాసిదోనియా నుండి గాని ఫిలిప్పీనుండి గాని క్రీ.శ 54–57 మధ్య కాలములో వ్రాసి యుండవచ్చును.

ఈ పత్రికలోని 257వచనాలు 13వ అధ్యాయములుగా విభజింపబడింది.

### కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక–అనుక్రమణిక

| అధ్యా. వచ | పాఠ్య సారాంశము |
|---|---|
| 1:1-11 | శుభము కృతజ్ఞతా స్తుతి |
| 1:12-14 | పౌలు యొక్క పవిత్రమైన ఉద్దేశ్యములు |
| 1:15-24 | పౌలు ప్రయాణ మార్పు |
| 2:1-4 | పశ్చాత్తాప పడినవాడు తిరిగి చేర్చుకొనబడుట |
| 2:5-11 | శిక్షింపక క్షమించి ఆదరించుట |
| 2:12-17 | సువార్త శ్రమలు, జయము |
| 3:1-6 | పౌలు యొక్క పత్రికలు |
| 3:7-11 | సువార్త మహిమకును ధర్మ శాస్త్రమునకును గల భేదము |
| 3:12-18 | ప్రభువు ఆత్మ ఎక్కడ ఉండునో ఆక్కడ స్వాతంత్ర్యము ఉండును |
| 4:1-7 | నిష్కపటమును బోధించుట యందలి ధైర్యము |
| 4:8-12 | అపొస్తలుల బలహీనత–దేవుని శక్తి |
| 4:13-18 | తాత్కాలిక శ్రమ–నిత్యమైన మహిమ |
| 5:1-8 | నిత్యమైన నివాసము పరలోకమందు మనకున్నది |
| 5:9-15 | క్రీస్తుప్రేమ–దాని ఉద్దేశ్యము, శక్తి |
| 5:16-19 | క్రీస్తునందలి నూతన జీవము |
| 5:20,21 | సమాధాన సందేశము |
| 6:1-10 | క్రైస్తవుల ప్రేమను గూర్చి పౌలు మనవి |
| 6:11-18 | అవిశ్వాసులతో స్నేహము కూడదని పౌలు హెచ్చరిక |
| 7:1-4 | సమస్త కల్మషములనుండి మనలను పవిత్రులునుగా చేసికొందము |

| | |
|---|---|
| 7:5-11 | దైవ చిత్తానుసారమైన దుఃఖము మారు మనస్సును కలుగ జేయును |
| 7:12-16 | మేము ఆదరింపబడితిమి |
| 8:1-6 | యెరూషలేములోని బీదలకొరకైన చందా |
| 8:7-9 | యేసుని గూర్చిన సాదృశ్యము |
| 8:10-15 | కలిమి కొలది ఇచ్చినది ప్రీతికరమగును |
| 8:16-24 | తీతును మరికొందరును కొరింథునకు పంపబడుట |
| 9:1-5 | చందా ఇచ్చు విధము |
| 9:6-15 | దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును |
| 10:1-6 | పౌలు తనకున్న అధికారము దేవుని వలన కలిగినదని చెప్పుట |
| 10:7-11 | ప్రభువు మాకనుగ్రహించిన అధికారము |
| 10:12-18 | అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను |
| 11:1-4 | పౌలుకున్న అపొస్తలుని హక్కు |
| 11:5-15 | నేను మీకు భారముగా ఉండకుండ జాగ్రత్త పడితిని |
| 11:16-21 | పౌలుకు అతని శత్రువులకును గల తారతమ్యము |
| 11:22-23 | పౌలు యొక్క కష్టములు-శ్రమలు |
| 12:1-6 | పౌలు యొక్క ఉత్కృష్టమైన దర్శనములు |
| 12:7-10 | పౌలు తన బలహీనతలయందు విధేయత చూపుట |
| 12:11-21 | పౌలు తన అతిశయమును గూర్చి తిరిగి చెప్పుట |
| 13:1-6 | హెచ్చరికలు-తన ప్రయాణమును గూర్చిన సంగతులు |
| 13:7-10 | మీరు మేలైనదే చేయవలెనని ప్రార్థించుచున్నాము |
| 13:11-14 | ప్రేమ సమాధానములకు కర్తయైన దేవుడు మీకు తోడైయుండును |



*29*

# The Second Epistle of Paul to CORINTHIANS

అపొస్తలుడైన పౌలు

# కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక

*The second epistle to the Corinthians probably was written about a year after the first. Its contents are closely connected with those of the former epistle. The manner in which the letter St. Paul formerly wrote had been received, is particularly noticed; this was such as to fill his heart with gratitude to God, who enabled him fully to discharge his duty towards them. Many had shown marks of repentance, and amended their conduct, but others still followed their false teachers; and as the apostle delayed his visit, from his unwillingness to treat them with severity, they charged him with levity and change of conduct. Also, with pride, vain-glory, and severity, and they spake of him with contempt. In this epistle we find the same ardent affection towards the disciples at Corinth, as in the former, the same zeal for the honour of the gospel, and the same boldness in giving Christian reproof. The first six chapters are chiefly practical: the rest have more reference to the state of the Corinthian church, but they contain many rules of general application.*

## II CORINTHIANS 1

*The apostle blesses God for comfort in, and deliverance out of*
*troubles. (1-11)* Paul, an apostle of Jesus Christ by the will of God, and
Timothy our brother, unto the church of God which is at Corinth, with
all the saints which are in all Achaia: *2* Grace be to you and peace
from God our Father, and from the Lord Jesus Christ. *3* Blessed be
God, even the Father of our Lord Jesus Christ, the Father of mercies,
and the God of all comfort; *4* Who comforteth us in all our tribulation,
that we may be able to comfort them which are in any trouble, by the
comfort wherewith we ourselves are comforted of God. *5* For as the
sufferings of Christ abound in us, so our consolation also aboundeth
by Christ. *6* And whether we be afflicted, it is for your consolation and
salvation, which is effectual in the enduring of the same sufferings
which we also suffer: or whether we be comforted, it is for your
consolation and salvation. *7* And our hope of you is stedfast, knowing,
that as ye are partakers of the sufferings, so shall ye be also of the
consolation. *8* For we would not, brethren, have you ignorant of our
trouble which came to us in Asia, that we were pressed out of measure,
above strength, insomuch that we despaired even of life: *9* But we had
the sentence of death in ourselves, that we should not trust in ourselves,
but in God which raiseth the dead: *10* Who delivered us from so great
a death, and doth deliver: in whom we trust that he will yet deliver us;
*11* Ye also helping together by prayer for us, that for the gift bestowed
upon us by the means of many persons thanks may be given by many
on our behalf.

# 1వ అధ్యాయము

## శుభవచనములు–కృతజ్ఞతాస్తుతి

దేవుని చిత్తము వలన యేసుక్రీస్తు యొక్క అపొస్తలుడైన పౌలును, మన సహోదరుడైన
తిమోతియును, కొరింథులో ఉన్న దేవుని సంఘమునకును, అకయ యందంతటనున్న
పరిశుద్ధులకందరికిని శుభమని చెప్పి వ్రాయునది. 2 మన తండ్రియైన దేవుని నుండియు
ప్రభువైన యేసుక్రీస్తు నుండియు కృపయు సమాధానమును మీకు కలుగును గాక. 3 కనికరము
చూపు తండ్రి, సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు మన ప్రభువైన యేసుక్రీస్తు
యొక్క తండ్రియునైన దేవుడు స్తుతింపబడను గాక. 4 దేవుడు మమ్మును ఏ ఆదరణతో
ఆదరించుచున్నాడో, ఆ ఆదరణతో యెట్టి శ్రమలలో ఉన్న వారినైనను ఆదరించుటకు
శక్తిగలవారమగునట్లు ఆయన మా శ్రమ అంతటిలో మమ్మును అదరించుచున్నాడు. 5 క్రీస్తు
యొక్క శ్రమలు మాయందేలాగు విస్తరించుచున్నవో, ఆలాగే క్రీస్తు ద్వారా ఆదరణయు మాకు
విస్తరించుచున్నది. 6 మేము శ్రమ పొందినను మీ ఆదరణ కొరకును రక్షణ కొరకును
పొందుదుము, మేము ఆదరణ పొందినను మీ ఆదరణ కొరకై పొందుదుము. ఈ ఆదరణ,
మేము కూడా పొందుచున్నట్టి ఆ శ్రమలను ఓపికతో సహించుటకు కార్యసాధకమై యున్నది.
7 మీరు శ్రమలలో ఏలాగు పాలివారై యున్నారో, అలాగే ఆదరణలోను పాలివారై యున్నారని
ఎరుగుదుము గనుక మిమ్మును గూర్చిన మా నిరీక్షణ స్థిరమైయున్నది. 8 సహోదరులారా,
ఆసియలో మాకు తటస్థించిన శ్రమను గూర్చి మీకు తెలియకుండుట మా కిష్టములేదు;
అదేదనగా– మేము బ్రతుకుదుమను నమ్మకము లేక యుండునట్లుగా, మా శక్తికి మించిన
అత్యధిక భారము వలన క్రుంగిపోతిమి. 9 మరియు మృతులను లేపు దేవుని యందేగాని,
మాయందే మేము నమ్మిక యుంచకుండునట్లు మరణ మగుదుము నిశ్చయము మా మట్టుకు
మాకు కలిగియుండెను: 10 ఆయన అట్టి గొప్ప మరణమునుండి మమ్మును తప్పించెను.
ఇక ముందుకును తప్పించును. మరియు మా కొరకు ప్రార్థన చేయుటవలన మీరు కూడా
సహాయము చేయుచుండగా, ఆయన ఇక ముందుకును మమ్మును తప్పించునని ఆయన
యందు నిరీక్షణ గలవారమై యున్నాము. 11 అందువలన అనేకుల ప్రార్థన ద్వారా, మాకు
కలిగిన కృపావరము కొరకు అనేకుల చేత మా విషయమై కృతజ్ఞతాస్తుతులు చెల్లింపబడును.

*We are encouraged to come boldly to the throne of grace, that we may obtain mercy, and find grace to help in time of need. The Lord is able to give peace to the troubled conscience, and to calm the raging passions of the soul. These blessings are given by him, as the Father of his redeemed family. It is our Saviour who says, Let not your heart be troubled. All comforts come from God, and our sweetest comforts are in him. He speaks peace to souls by granting the free remission of sins; and he comforts them by the enlivening influences of the Holy Spirit, and by the rich mercies of his grace. He is able to bind up the broken-hearted, to heal the most painful wounds, and also to give hope and joy under the heaviest sorrows. The favours God bestows on us, are not only to make us cheerful, but also that we may be useful to others.*







*He professes his own and his fellow-labourers' integrity. (12-14)* For
our rejoicing is this, the testimony of our conscience, that in simplicity
and godly sincerity, not with fleshly wisdom, but by the grace of God,
we have had our conversation in the world, and more abundantly to
you-ward. *13* For we write none other things unto you, than what ye
read or acknowledge; and I trust ye shall acknowledge even to the
end; *14* As also ye have acknowledged us in part, that we are your
rejoicing, even as ye also are ours in the day of the Lord Jesus.

## పౌలు యొక్క పవిత్రములైన ఉద్దేశ్యములు

12 మా అతిశయమేదనగా, లౌకిక జ్ఞానమునననుసరింపక, దేవుడనుగ్రహించు
పరిశుద్ధతతోను నిష్కాపట్యముతోను దేవుని కృపనే అనుసరించి లోకములో
నడుచుకొంటిమనియు, విశేషముగా మీ యెడలను నడుచుకొంటిమనియు మా మనస్సాక్షి
సాక్ష్యమిచ్చుటయే. 13 మీరు చదువుకొని పూర్తిగా గ్రహించిన సంగతులు తప్ప, మరేవియు
మీకు వ్రాయుటలేదు; కడవరకు వీటిని ఒప్పుకొందురని నిరీక్షించుచున్నాము. 14 మరియు
మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క దినమందు మీరు మాకేలాగో, ఆలాగే మేము మీకును
అతిశయకారణమైయుందుమని, మీరు కొంతమట్టుకు మమ్మును ఒప్పుకొనియున్నారు.

*Though, as a sinner, the apostle could only rejoice and glory in Christ Jesus, yet, as a believer, he might rejoice and glory in being really what he professed. Conscience witnesses concerning the steady course and tenor of the life. Thereby we may judge ourselves, and not by this or by that single act. Our conversation will be well ordered, when we live and act under such a gracious principle in the heart. Having this, we may leave our characters in the Lord's hands, but using proper means to clear them, when the credit of the gospel, or our usefulness, calls for it.*

*Gives reasons for his not coming to them. (15-24)* And in this
confidence I was minded to come unto you before, that ye might have
a second benefit; *16* And to pass by you into Macedonia, and to come
again out of Macedonia unto you, and of you to be brought on my way
toward Judaea. *17* When I therefore was thus minded, did I use
lightness? or the things that I purpose, do I purpose according to the
flesh, that with me there should be yea yea, and nay nay? *18* But as
God is true, our word toward you was not yea and nay. *19* For the Son
of God, Jesus Christ, who was preached among you by us, even by me
and Silvanus and Timotheus, was not yea and nay, but in him was
yea. *20* For all the promises of God in him are yea, and in him Amen,
unto the glory of God by us. *21* Now he which stablisheth us with you
in Christ, and hath anointed us, is God; *22* Who hath also sealed us,
and given the earnest of the Spirit in our hearts. *23* Moreover I call
God for a record upon my soul, that to spare you I came not as yet
unto Corinth. *24* Not for that we have dominion over your faith, but
are helpers of your joy: for by faith ye stand.

## పౌలు ప్రయాణ మార్పు

15 మరియు, ఈ నమ్మిక గలవాడనై మీకు రెండవ కృపావరము లభించునట్లు మొదట
మీ యొద్దకు వచ్చి 16 మీయొద్ద నుండి మాసిదోనియకు వెళ్ళి, మాసిదోనియ నుండి మరల

మీయొద్దకు వచ్చి, మీ చేత యూదయకు సాగనంపబడవలెనని ఉద్దేశించితిని. 17 కావున నేనీలాగు ఉద్దేశించి చపలచిత్తుడనుగా నడుచుకొంటినా ? అవును అవునని చెప్పుచు, కాదు కాదనునట్లు ప్రవర్తింపవలెనని నా యోచనలను శరీరానుసారముగా యోచించుచున్నానా? 18 దేవుడు నమ్మదగినవాడు గనుక మేము మీకు చెప్పిన వాక్యము అవునని చెప్పి కాదనునట్లుగా ఉండలేదు. 19 మా చేత అనగా నా చేతను సిల్వాను చేతను తిమోతి చేతను మీలో ప్రకటింపబడిన దేవుని కుమారుడగు యేసుక్రీస్తు అవునని చెప్పి కాదనువాడై యుండలేదు గాని ఆయన అవునను వాడైయున్నాడు. 20 దేవుని వాగ్దానములు ఎన్నియైనను అవన్నియు క్రీస్తునందు అవుననట్టుగానే యున్నవి గనుక మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిశ్చయములై ఉన్నవి. 21 మీతో కూడా క్రీస్తునందు నిలిచియుండునట్లుగా మమ్మును స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడే. 22 ఆయన మనకు ముద్రవేసి, మన హృదయములలో మనకు ఆత్మ అను సంచకరువును అనుగ్రహించి యున్నాడు. 23 మీయందు కనికరము కలిగినందున నేను మరల కొరింథునకు రాలేదు. నా ప్రాణము తోడు ఇందుకు దేవునిని సాక్షిగా పెట్టుచున్నాను .24 మీ విశ్వాసము మీద మేము ప్రభువులమని ఈలాగు చెప్పుట లేదు గాని మీ ఆనందమునకు సహకారులమై యున్నాము; విశ్వాసము చేతనే మీరు నిలకడగా ఉన్నారు.

*The apostle clears himself from the charge of levity and inconstancy, in not coming to Corinth. Good men should be careful to keep the reputation of sincerity and constancy; they should not resolve, but on careful thought; and they will not change unless for weighty reasons. Nothing can render God's promises more certain: his giving them through Christ, assures us they are his promises; as the wonders God wrought in the life, resurrection, and ascension of his Son, confirm faith. The Holy Spirit makes Christians firm in the faith of the gospel: the quickening of the Spirit is an earnest of everlasting life; and the comforts of the Spirit are an earnest of everlasting joy.*

## II CORINTHIANS 2

*Reasons for the apostle not coming to Corinth. (1-4 )*But I determined this with myself, that I would not come again to you in heaviness. *2* For if I make you sorry, who is he then that maketh me glad, but the same which is made sorry by me? *3* And I wrote this same unto you, lest, when I came, I should have sorrow from them of whom I ought to rejoice; having confidence in you all, that my joy is the joy of you all. *4* For out of much affliction and anguish of heart I wrote unto you with many tears; not that ye should be grieved, but that ye might know the love which I have more abundantly unto you.

## 2వ అధ్యాయము

### పశ్చాత్తాప పడినవాడు తిరిగి చేర్చుకొనబడుట

మరియు నేను దుఃఖముతో మీ యొద్దకు తిరిగి రానని నా మట్టుకు నేను నిశ్చయించు కొంటిని. 2 నేను మిమ్మును దుఃఖపరచునెడల నా చేత దుఃఖపరచ బడినవాడు తప్ప మరి







ఎవడు నన్ను సంతోషపరచును? 3 నేను వచ్చినప్పుడు ఎవరి వలన నేను సంతోషము పొందతగినదో వారి వలన నాకు దుఃఖము కలుగకుండవలెనని ఈ సంగతి మీకు వ్రాసితిని. మరియు నా సంతోషము మీ యందరి సంతోషమేనని మీ అందరియందు నమ్మకము కలిగి ఈలాగు వ్రాసితిని. 4 మీకు దుఃఖము కలుగవలెనని కాదు గాని మీ యెడల నాకు కలిగియున్న అత్యధికమైన ప్రేమను మీరు తెలిసికొనవలెనని, నిండు శ్రమతోను మనో వేదనతోను ఎంతో కన్నీరు విడుచుచు మీకు వ్రాసితిని.

*The apostle desired to have a cheerful meeting with them; and he had written in confidence of their doing what was to their benefit and his comfort; and that therefore they would be glad to remove every cause of disquiet from him. We should always give pain unwillingly, even when duty requires that it must be given.*

*Directions about restoring the repentant offender. (5-11)* But if any have caused grief, he hath not grieved me, but in part: that I may not overcharge you all. *6* Sufficient to such a man is this punishment, which was inflicted of many. *7* So that contrariwise ye ought rather to forgive him, and comfort him, lest perhaps such a one should be swallowed up with overmuch sorrow. *8* Wherefore I beseech you that ye would confirm your love toward him. *9* For to this end also did I write, that I might know the proof of you, whether ye be obedient in all things. *10* To whom ye forgive any thing, I forgive also: for if I forgave any thing, to whom I forgave it, for your sakes forgave I it in the person of Christ; *11* Lest Satan should get an advantage of us: for we are not ignorant of his devices.

5 ఎవడైనను దుఃఖము కలుగజేసి యుండినయెడల, నాకు మాత్రము కాదు, కొంతమట్టుకు మీయందరికిని దుఃఖము కలుగజేసియున్నాడు. నేను విశేష భారము వాని మీద మోప గోరక ఈ మాట చెప్పుచున్నాను. 6 అట్టివానికి మీలో ఎక్కువమంది వలన కలిగిన ఈ శిక్షయే చాలును. 7 గనుక మీరిక వానిని శిక్షింపక క్షమించి ఆదరించుట మంచిది. లేనియెడల ఒకవేళ వాడు అత్యధికమైన దుఃఖములో మునిగి పోవును. 8 కావున వాని యెడల మీ ప్రేమను స్థిరపరచవలెనని మిమ్మును బతిమాలు కొనుచున్నాను. 9 మీరన్ని విషయములయందును విధేయులై యున్నారేమో అని మీ యోగ్యత తెలిసికొనుటకే గదా పూర్వము వ్రాసితిని. 10 మీరు దేని గూర్చియైనను ఎవని క్షమించుచున్నారో నేనును వానిని క్షమించుచున్నాను. 11 నేనేమైనను క్షమించియుంటే సాతాను మనలను మోసపరచ కుండునట్లు, మీ నిమిత్తము, క్రీస్తు సముఖమునందు క్షమించియున్నాను; సాతాను తంత్రములను మనము ఎరుగని వారము కాము.

*The apostle desires them to receive the person who had done wrong, again into their communion; for he was aware of his fault, and much afflicted under his punishment. Even sorrow for sin should not unfit for other duties, and drive to despair. Not only was there danger last Satan should get advantage, by tempting the penitent to hard thoughts of God and religion, and so drive him to despair; but against the*

*churches and the ministers of Christ, by bringing an evil report upon Christians as unforgiving; thus making divisions, and hindering the success of the ministry. In this, as in other things, wisdom is to be used, that the ministry may not be blamed for indulging sin on the one hand, or for too great severity towards sinners on the other hand. Satan has many plans to deceive, and knows how to make a bad use of our mistakes.*

*An account of his labours and success in spreading the gospel of Christ. (12-17)* Furthermore, when I came to Troas to preach Christ's gospel, and a door was opened unto me of the Lord, *13* I had no rest in my spirit, because I found not Titus my brother: but taking my leave of them, I went from thence into Macedonia. *14* Now thanks be unto God, which always causeth us to triumph in Christ, and maketh manifest the savour of his knowledge by us in every place. *15* For we are unto God a sweet savour of Christ, in them that are saved, and in them that perish: *16* To the one we are the savour of death unto death; and to the other the savour of life unto life. And who is sufficient for these things? *17* For we are not as many, which corrupt the word of God: but as of sincerity, but as of God, in the sight of God speak we in Christ

### సువార్త శ్రమలు, జయము

12 క్రీస్తు సువార్త ప్రకటించుటకు నేను త్రోయకు వచ్చినప్పుడు ప్రభువు నందు నాకు మంచి సమయము ప్రాప్తించియుండగా, సహోదరుడైన తీతు నాకు కనబడనందున. 13 నా మనస్సులో నెమ్మది లేక వారియొద్ద సెలవు తీసుకొని అక్కడ నుండి మాసిదోనియకు బయలు దేరితిని. 14 మా ద్వారా ప్రతి స్థలమందును క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసనను కనపరచుచు, ఆయన యందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము. 15 రక్షింపబడువారిపట్లను, నశించువారి పట్లను మేము దేవునికి క్రీస్తు సువాసనయై యున్నాము. 16 నశించువారికి మరణార్థమైన మరణపు వాసనగాను, రక్షింపబడువారికి జీవార్థమైన జీవపు వాసనగాను ఉన్నాము. 17 కావున ఇట్టి సంగతులకు చాలిన వాడెవడు? మేము దేవుని వాక్యమును కలిపి చెరిపెడు అనేకులవలె ఉండక, నిష్కాపట్యము గలవారమును దేవుని వలన నియమింపబడిన వారమునై యుండి, క్రీస్తు నందు దేవుని యెదుట బోధించుచున్నాము.

*A believer's triumphs are all in Christ. To him be the praise and glory of all, while the success of the gospel is a good reason for a Christian's joy and rejoicing. In ancient triumphs, abundance of perfumes and sweet odours were used; so the name and salvation of Jesus, as ointment poured out, was a sweet savour diffused in every place. Unto some, the gospel is a savour of death unto death. They reject it to their ruin. Unto others, the gospel is a savour of life unto life: as it quickened them at first when they were dead in trespasses and sins, so it makes them more lively, and will end in eternal life.*



32

# II CORINTHIANS 3

*The preference of the gospel to the law given by Moses. (1-11)* Do we begin again to commend ourselves? or need we, as some others, epistles of commendation to you, or letters of commendation from you? *2* Ye are our epistle written in our hearts, known and read of all men: *3* Forasmuch as ye are manifestly declared to be the epistle of Christ ministered by us, written not with ink, but with the Spirit of the living God; not in tables of stone, but in fleshy tables of the heart. *4* And such trust have we through Christ to God-ward: *5* Not that we are sufficient of ourselves to think any thing as of ourselves; but our sufficiency is of God; 6 Who also hath made us able ministers of the new testament; not of the letter, but of the spirit: for the letter killeth, but the spirit giveth life. *7* But if the ministration of death, written and engraven in stones, was glorious, so that the children of Israel could not stedfastly behold the face of Moses for the glory of his countenance; which glory was to be done away: *8* How shall not the ministration of the spirit be rather glorious? *9* For if the ministration of condemnation be glory, much more doth the ministration of righteousness exceed in glory. *10* For even that which was made glorious had no glory in this respect, by reason of the glory that excelleth. *11* For if that which is done away was glorious, much more that which remaineth is glorious.

## 3వ అధ్యాయము

### పౌలు యొక్క పత్రికలు

మమ్మును మేమే తిరిగి మెప్పించుకొన మొదలు పెట్టుచున్నామా? కొందరికి కావలసినట్టు మీ యొద్దకైనను మీ యొద్ద నుండియైనను సిఫారసు పత్రికలు మాకవసరమా? 2 మా హృదయముల మీద వ్రాయబడియుండి, మనుష్యులందరు తెలిసికొనుచు చదువు కొనుచున్న మా పత్రిక మీరే కారా? 3 రాతి పలక మీద గాని సిరాతో గాని వ్రాయబడక, మెత్తని హృదయములు అను పలకల మీద జీవముగల దేవుని ఆత్మతో మా పరిచర్య మూలముగా వ్రాయబడిన క్రీస్తు పత్రికయై యున్నారని మీరు తేటపరచబడుచున్నారు. 4 క్రీస్తు ద్వారా దేవుని యెడల మాకిట్టి నమ్మకము కలదు. 5 మా వలన ఏదైనా అయినట్టుగా ఆలోచించుటకు మాయంతట మేమే సమర్థులమని కాదు; మా సామర్థ్యము దేవుని వలననే కలిగి యున్నది. 6 ఆయనే మమ్మును క్రొత్తనిబంధనకు, అనగా అక్షరమునకు కాదు గాని ఆత్మకే పరిచారకులమగుటకు మాకు సామర్థ్యము కలిగించి యున్నాడు. అక్షరము చంపును గాని ఆత్మ జీవింపజేయును.

### సువార్త మహిమకును ధర్మశాస్త్రమునకును గల భేదము

7 మరణ కారణమగు పరిచర్య, రాళ్ళమీద చెక్కబడిన అక్షరములకు సంబంధించిన దైనను, మహిమతో కూడిన దాయెను. అందుకే మోషే ముఖము మీద ప్రకాశించుచుండిన ఆ మహిమ తగ్గిపోవునదైనను, ఇశ్రాయేలీయులు అతని ముఖము తేరి చూడ లేకపోయిరి. 8 ఇట్లుండగా ఆత్మ సంబంధమైన పరిచర్య ఎంత మహిమగలదై యుండును ? 9 శిక్షావిధికి

కారణమైన పరిచర్యయే మహిమ కలిగినదైతే నీతికి కారణమైన పరిచర్య ఎంతో అధికమైన
మహిమ కలదగును. 10 అత్యధికమైన మహిమ దీని కుండుట వలన ఇంతకు ముందు
మహిమగలదిగా చేయబడినది ఈ విషయములో మహిమ లేనిదాయెను. 11 తగ్గిపోవునదే
మహిమగలదై యుండిన యెడల, నిలుచునది మరి ఎక్కువ మహిమగలదై యుండును గదా?

Even the appearance of self-praise and courting human applause, is painful to the humble and spiritual mind. Nothing is more delightful to faithful ministers, or more to their praise, than the success of their ministry, as shown in the spirits and lives of those among whom they labour. The law of Christ was written in their hearts, and the love of Christ shed abroad there. Nor was it written in tables of stone, as the law of God given to Moses, but on the fleshy (not fleshly, as fleshliness denotes sensuality) tables of the heart, Eze 36:26. Their hearts were humbled and softened to receive this impression, by the new-creating power of the Holy Spirit. He ascribes all the glory to God. And remember, as our whole dependence is upon the Lord, so the whole glory belongs to him alone. The letter killeth: the letter of the law is the ministration of death; and if we rest only in the letter of the gospel, we shall not be the better for so doing: but the Holy Spirit gives life spiritual, and life eternal. The Old Testament dispensation was the ministration of death, but the New Testament of life.

*The preaching of the apostle was suitable to the excellency and evidence of the gospel, through the power of the Holy Ghost. (12-18)*
Seeing then that we have such hope, we use great plainness of speech:
*13* And not as Moses, which put a vail over his face, that the children
of Israel could not stedfastly look to the end of that which is abolished:
*14* But their minds were blinded: for until this day remaineth the same
vail untaken away in the reading of the old testament; which vail is
done away in Christ. *15* But even unto this day, when Moses is read,
the vail is upon their heart. *16* Nevertheless when it shall turn to the
Lord, the vail shall be taken away. *17* Now the Lord is that Spirit: and
where the Spirit of the Lord is, there is liberty. *18* But we all, with
open face beholding as in a glass the glory of the Lord, are changed
into the same image from glory to glory, even as by the Spirit of the
Lord.

12 తగ్గిపోవుచున్న మహిమ యొక్క అంతమును ఇశ్రాయేలీయులు తేరి చూడ
కుండునట్లు మోషే తన ముఖము మీద ముసుగు వేసుకొనెను. 13 మేము అట్లుచేయక
ఇట్టి నిరీక్షణ గలవారమై, బహు ధైర్యముగా మాటలాడుచున్నాము. 14 మరియు వారి
మనస్సులు కఠినములాయెను గనుక నేటి వరకును పాత నిబంధన చదువబడునప్పుడు,
అది క్రీస్తునందు కొట్టివేయబడెనని వారికి తేటపరచబడక, ఆ ముసుగే నిలిచియున్నది.
15 నేటి వరకును మోషే గ్రంథము వారు చదువునప్పుడెల్ల ముసుగు వారి హృదయము
మీద నున్నది గాని. 16 వారి హృదయము ప్రభువు వైపునకు ఎప్పుడు తిరుగునో అప్పుడు
ముసుగు తీసివేయబడును. 17 ప్రభువే ఆత్మ. ప్రభువు యొక్క ఆత్మ ఎక్కడనుండునో అక్కడ
స్వాతంత్ర్యము నుండును. 18 మన మందరమును ముసుగు లేని ముఖముతో ప్రభువు
యొక్క మహిమను అద్దము వలె ప్రతిఫలింపజేయుచు, మహిమ నుండి అధిక మహిమను
పొందుచు, ప్రభువగు ఆత్మ చేత ఆ పోలిక గానే మార్చబడుచున్నాము.







*It is the duty of the ministers of the gospel to use great plainness, or clearness, of speech. The Old Testament believers had only cloudy and passing glimpses of that glorious Saviour, and unbelievers looked no further than to the outward institution. But the great precepts of the gospel, believe, love, obey, are truths stated as clearly as possible. And the whole doctrine of Christ crucified, is made as plain as human language can make it. Those who lived under the law, had a veil upon their hearts. This veil is taken away by the doctrines of the Bible about Christ. When any person is converted to God, then the veil of ignorance is taken away.*

# II CORINTHIANS 4

*The apostles laboured with much diligence, sincerity, and faithfulness. (1-7)* Therefore seeing we have this ministry, as we have
received mercy, we faint not; *2* But have renounced the hidden things
of dishonesty, not walking in craftiness, nor handling the word of God
deceitfully; but by manifestation of the truth commending ourselves
to every man's conscience in the sight of God. *3* But if our gospel be
hid, it is hid to them that are lost: *4* In whom the god of this world
hath blinded the minds of them which believe not, lest the light of the
glorious gospel of Christ, who is the image of God, should shine unto
them. *5* For we preach not ourselves, but Christ Jesus the Lord; and
ourselves your servants for Jesus' sake. *6* For God, who commanded
the light to shine out of darkness, hath shined in our hearts, to give
the light of the knowledge of the glory of God in the face of Jesus
Christ. *7* But we have this treasure in earthen vessels, that the
excellency of the power may be of God, and not of us.

## 4వ అధ్యాయము

### నిష్కపటమును బోధించుట యందలి ధైర్యము

కాబట్టి ఈ పరిచర్య పొందినందున కరుణింపబడిన వారమై అధైర్యపడము.
2 అయితే కుయుక్తిగా నడుచుకొనకయు, దేవుని వాక్యమును వంచనగా బోధింపకయు
సత్యమును ప్రత్యక్షపరచుటవలన ప్రతి మనుష్యుని మనస్సాక్షి యెదుట మమ్మును మేమే
దేవుని సముఖమందు మెప్పించుకొనుచు, అవమానకరమైన రహస్య కార్యములను విసర్జించి
యున్నాము. 3 మా సువార్త మరుగు చేయబడిన యెడల నశించుచున్నవారి విషయములోనే
మరుగు చేయబడియున్నది. 4 దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు
సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత
అవిశ్వాసులైన వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను. 5 – "అంధకారములో
నుండి వెలుగు ప్రకాశించును గాక " అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానమును
యేసుక్రీస్తు నందు వెల్లడి పరచుటకు మా హృదయములలో ప్రకాశించెను. 6 గనుక మేము
మమ్మును గూర్చి ప్రకటించుకొనుట లేదు గాని, క్రీస్తుయేసుని గూర్చి ఆయన ప్రభువనియు,
మమ్మును గూర్చి, యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము.
7 అయినను ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవునిదై యుండునట్లు మంటి
ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు.

The best of men would faint, if they did not receive mercy from God. And that mercy which has helped us out, and helped us on, hitherto, we may rely upon to help us even to the end. The apostles had no base and wicked designs, covered with fair and specious pretences. They did not try to make their ministry serve a turn. Sincerity or uprightness will keep the favourable opinion of wise and good men. Christ by his gospel makes a glorious discovery to the minds of men. But the design of the devil is, to keep men in ignorance; and when he cannot keep the light of the gospel of Christ out of the world, he spares no pains to keep men from the gospel, or to set them against it.

*Their sufferings for the gospel were great, yet with rich supports.*
*(8-12)* We are troubled on every side, yet not distressed; we are
perplexed, but not in despair; *9* Persecuted, but not forsaken; cast
down, but not destroyed; *10* Always bearing about in the body the
dying of the Lord Jesus, that the life also of Jesus might be made
manifest in our body. *11* For we which live are alway delivered unto
death for Jesus' sake, that the life also of Jesus might be made manifest
in our mortal flesh. *12* So then death worketh in us, but life in you.

**అపొస్తలుల బలహీనత - దేవుని శక్తి**

8 ఎటుబోయినను శ్రమ పడుచున్నను ఇరికింపబడువారము కాము; అపాయము
లోనున్నను కేవలము ఉపాయము లేనివారము కాము; 9 తరుమబడుచున్నను దిక్కులేనివారము
కాము; పడద్రోయబడినను నశించువారము కాము. 10 యేసు యొక్క జీవము మా
శరీరమందు ప్రత్యక్షపరచబడుటకై, యేసు యొక్క మరణానుభవమును మా శరీరమందు
ఎల్లప్పుడును వహించుకొని పోవుచున్నాము. 11 ఏలయనగా, యేసు యొక్క జీవము కూడా
మా మర్త్య శరీరమందు ప్రత్యక్షపరచ బడినట్లు సజీవులమైన మేము ఎల్లప్పుడు యేసు నిమిత్తము
మరణమునకు అప్పగింపబడుచున్నాము. 12 కావున మాలో మరణమును మీలో జీవమును
కార్య సాధకమగుచున్నవి.

*The apostles were great sufferers, yet they met with wonderful support. Believers may be forsaken of their friends, as well as persecuted by enemies; but their God will never leave them nor forsake them. There may be fears within, as well as fightings without; yet we are not destroyed. The apostle speaks of their sufferings as a counterpart of the sufferings of Christ, that people might see the power of Christ's resurrection, and of grace in and from the living Jesus. In comparison with them, other Christians were, even at that time, in prosperous circumstances*

*Prospects of eternal glory keep believers from fainting under*
*troubles. (13-18)* *13* We having the same spirit of faith, according as it
is written, I believed, and therefore have I spoken; we also believe, and
therefore speak; *14* Knowing that he which raised up the Lord Jesus
shall raise up us also by Jesus, and shall present us with you. *15* For
all things are for your sakes, that the abundant grace might through
the thanksgiving of many redound to the glory of God. *16* For which
cause we faint not; but though our outward man perish, yet the inward
man is renewed day by day. *17* For our light affliction, which is but for
a moment, worketh for us a far more exceeding and eternal weight of







glory; *18* While we look not at the things which are seen, but at the
things which are not seen: for the things which are seen are temporal;
but the things which are not seen are eternal

13 కృప ఎక్కువమంది ద్వారా ప్రబలి దేవుని మహిమ నిమిత్తము కృతజ్ఞతాస్తుతులు
విస్తరింపజేయులాగున సమస్తమైనవి మీ కొరకై యున్నవి. కాగా, 14 - విశ్వసించితిని
గనుక మాటలాడితిని 15 అని వ్రాయబడిన ప్రకారము అట్టి విశ్వాసముతో కూడిన ఆత్మ
గలవారమై, ప్రభువైన యేసును లేపినవాడు యేసుతో మమ్మును కూడ లేపి, మీతో కూడ
తన యెదుట నిలువబెట్టునని యెరిగి, మేమును విశ్వసించుచున్నాము గనుక
మాటలాడుచున్నాము.

**తాత్కాలిక శ్రమ - నిత్యమైన మహిమ**

16 కావున మేము అధైర్యపడము; మా బాహ్య పురుషుడు కృశించుచున్నను, ఆంతర్య
పురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు. 17 మేము దృశ్యమైన వాటిని చూడక
అదృశ్యమైన వాటినే నిదానించి చూచుచున్నాము గనుక 18 క్షణ మాత్రముండు మా చులకని
శ్రమ మా కొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది.
ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు; అదృశ్యమైనవి నిత్యములు.

*The grace of faith is an effectual remedy against fainting in times of trouble. They knew that Christ was raised, and that his resurrection was an earnest and assurance of theirs. The hope of this resurrection will encourage in a suffering day, and set us above the fear of death. Also, their sufferings were for the advantage of the church, and to God's glory. The sufferings of Christ's ministers, as well as their preaching and conversation, are for the good of the church and the glory of God. The prospect of eternal life and happiness was their support and comfort.*

# II CORINTHIANS 5

*The apostle's hope and desire of heavenly glory. (1-8) This excited*
*to diligence. The reasons of his being affected with zeal for the*
*Corinthians. (9-15)* For we know that if our earthly house of this
tabernacle were dissolved, we have a building of God, an house not
made with hands, eternal in the heavens. *2* For in this we groan,
earnestly desiring to be clothed upon with our house which is from
heaven: *3* If so be that being clothed we shall not be found naked.
*4* For we that are in this tabernacle do groan, being burdened: not for
that we would be unclothed, but clothed upon, that mortality might be
swallowed up of life. *5* Now he that hath wrought us for the selfsame
thing is God, who also hath given unto us the earnest of the Spirit.
*6* Therefore we are always confident, knowing that, whilst we are at
home in the body, we are absent from the Lord: *7* (For we walk by
faith, not by sight:) *8* We are confident, I say, and willing rather to be
absent from the body, and to be present with the Lord. *9* Wherefore
we labour, that, whether present or absent, we may be accepted of
him. *10* For we must all appear before the judgment seat of Christ;

that every one may receive the things done in his body, according to
that he hath done, whether it be good or bad. *11* Knowing therefore
the terror of the Lord, we persuade men; but we are made manifest
unto God; and I trust also are made manifest in your consciences.
*12* For we commend not ourselves again unto you, but give you occasion
to glory on our behalf, that ye may have somewhat to answer them
which glory in appearance, and not in heart. *13* For whether we be
beside ourselves, it is to God: or whether we be sober, it is for your
cause. *14* For the love of Christ constraineth us; because we thus
judge, that if one died for all, then were all dead: *15* And that he died
for all, that they which live should not henceforth live unto themselves,
but unto him which died for them, and rose again.

## 5వ అధ్యాయము

భూమి మీద మనగుడారమైన ఈ నివాసము శిథిలమై పోయినను, చేతిపని కాక
దేవుని చేత కట్టబడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోకమందు మనకున్నదని
యెరుగుదుము. 2 మనము దిగంబరులము కాక వస్త్రము ధరించు కొనిన వారముగా
కనబడుదుము. కాబట్టి పరలోకమునుండి వచ్చు మన నివాసము దీనిపైన ధరించుకొన
నపేక్షించుచు దీనిలో మూల్గుచున్నాము. 3 ఈ గుడారములో నున్న మనము భారము మోసికొని
మూల్గు చున్నాము. ఇది తీసివేయవలెనని కాదు గాని మర్త్యమైనది జీవము చేత
మ్రింగివేయబడునట్లు, 4 ఆ నివాసమును దీనిపైన ధరించుకొన గోరుచున్నాము. 5 దీని
నిమిత్తము మనలను సిద్ధపరచినవాడు దేవుడే; మరియు ఆయన తన ఆత్మ అను సంచకరువును
మన కనుగ్రహించి యున్నాడు. 6 వెలి చూపువలన కాక విశ్వాసమువలననే నడుచు
కొనుచున్నాము. 7 గనుక ఈ దేహములో నివసించుచున్నంత కాలము ప్రభువునకు దూరముగా
ఉన్నామని ఎరిగియుండియు, ఎల్లప్పుడు ధైర్యము గలవారమై యున్నాము. 8 ఇట్లు ధైర్యము
కలిగి ఈ దేహమును విడిచిపెట్టి ప్రభువునొద్ద నివసించుటకు ఇష్టపడుచున్నాము. 9 కావున
దేహమందున్నను, దేహమును విడిచి పెట్టినను ఆయన కిష్టులమై యుండవలెనని మిగుల
అపేక్షించుచున్నాము. 10 ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున, అవి మంచివైనను
సరే చెడ్డవైనను సరే, దేహముతో తాను జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు
మనమందరమును క్రీస్తు న్యాయపీఠము యెదుట ప్రత్యక్షము కావలయును.

### క్రీస్తు ప్రేమ దాని ఉద్దేశము, శక్తి

11 కావున మేము ప్రభువు విషయమైన భయము నెరిగి మనుష్యులను ప్రేరేపించు
చున్నాము. మేము దేవునికి ప్రత్యక్షపరచబడిన వారము; మీ మనస్సాక్షులకు కూడ ప్రత్యక్ష
పరచబడి యున్నామని నమ్ముచున్నాను. 12 మమ్మును మేమే మీ యెదుట తిరిగి
మెప్పించుకొనుట లేదు గాని, హృదయమునందు అతిశయపడక పై రూపమునందే
అతిశయపడువారికి ప్రత్యుత్తరమిచ్చుటకు మీకు ఆధారము కలుగవలెనని మా విషయమై







మీకు అతిశయ కారణము కలిగించుచున్నాము. 13 ఏలయనగా, మేము వెఱ్ఱివారమైతిమా,
దేవుని నిమిత్తమే; స్వస్థబుద్ధి గలవారమైతిమా, మీ నిమిత్తమే. 14 క్రీస్తు ప్రేమ మమ్మును
బలవంతము చేయుచున్నది.; ఏలాగనగా, అందరి కొరకు ఒకడు మృతి పొందెను గనుక,
అందరును మృతి పొందితిరనియు. 15 జీవించువారిక మీదట తమ కొరకు కాక, తమ
నిమిత్తము మృతినొంది తిరిగి లేచినవాని కొరకే జీవించుటకు ఆయన అందరి కొరకు
మృతిపొందెననియు నిశ్చయించుకొనుచున్నాము.

*The believer not only is well assured by faith that there is another and a happy life after this is ended, but he has good hope, through grace, of heaven as a dwelling-place, a resting-place, a hiding-place. In our Father's house there are many mansions, whose Builder and Maker is God. The happiness of the future state is what God has prepared for those that love him: everlasting habitations, not like the earthly tabernacles, the poor cottages of clay, in which our souls now dwell; that are mouldering and decaying, whose foundations are in the dust. The body of flesh is a heavy burden, the calamities of life are a heavy load. But believers groan, being burdened with a body of sin, and because of the many corruptions remaining and raging within them. Death will strip us of the clothing of flesh, and all the comforts of life, as well as end all our troubles here below. But believing souls shall be clothed with garments of praise, with robes of righteousness and glory.*

*The necessity of regeneration, and of reconciliation with God
through Christ. (16-21) 16* Wherefore henceforth know we no man after
the flesh: yea, though we have known Christ after the flesh, yet now
henceforth know we him no more. *17* Therefore if any man be in Christ,
he is a new creature: old things are passed away; behold, all things
are become new. *18* And all things are of God, who hath reconciled us
to himself by Jesus Christ, and hath given to us the ministry of
reconciliation; *19* To wit, that God was in Christ, reconciling the world
unto himself, not imputing their trespasses unto them; and hath
committed unto us the word of reconciliation. *20* Now then we are
ambassadors for Christ, as though God did beseech you by us: we
pray you in Christ's stead, be ye reconciled to God. *21* For he hath
made him to be sin for us, who knew no sin; that we might be made
the righteousness of God in him.

### క్రీస్తునందలి నూతన జీవము

16 కావున ఇక మీదట మేము శరీర రీతిగా ఎవరినైనను ఎరుగము; మేము క్రీస్తును
శరీర రీతిగా ఎరిగియుండినను ఇక మీదట ఆయనను ఆలాగు ఎరుగము. 17 కాగా
ఎవడైను క్రీస్తు నందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను;
18 సమస్తమును దేవుని వలననైనవి.; ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధాన
పరచుకొని, ఆ సమాధాన పరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను. 19 అదేమనగా,
దేవుడు వారి అపరాధములను వారి మీద మోపక, క్రీస్తు నందు లోకమును తనతో
సమాధానపరచుకొనుచు, ఆ సమాధాన వాక్యమును మాకు అప్పగించెను.

### సమాధాన సందేశము

20 కావున దేవుడు మా ద్వారా వేడుకొనినట్టు మేము క్రీస్తుకు రాయబారులమై-
దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్ములను బ్రతిమాలు కొనుచున్నాము.
21 ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతి యగునట్లు పాపమెరుగని ఆయనను
మనకోసము పాపముగా చేసెను.

*The renewed man acts upon new principles, by new rules, with new ends, and in new company. The believer is created anew; his heart is not merely set right, but a new heart is given him. He is the workmanship of God, created in Christ Jesus unto good works. Though the same as a man, he is changed in his character and conduct.*

## II CORINTHIANS 6

*The apostle, with others, proved themselves faithful ministers of Christ, by their unblamable life and behaviour. (1-10)* We then, as
workers together with him, beseech you also that ye receive not the
grace of God in vain. *2* (For he saith, I have heard thee in a time
accepted, and in the day of salvation have I succoured thee: behold,
now is the accepted time; behold, now is the day of salvation.) *3* Giving
no offence in any thing, that the ministry be not blamed: *4* But in all
things approving ourselves as the ministers of God, in much patience,
in afflictions, in necessities, in distresses, *5* In stripes, in
imprisonments, in tumults, in labours, in watchings, in fastings; *6* By
pureness, by knowledge, by longsuffering, by kindness, by the Holy
Ghost, by love unfeigned, *7* By the word of truth, by the power of God,
by the armour of righteousness on the right hand and on the left, *8* By
honour and dishonour, by evil report and good report: as deceivers,
and yet true; *9* As unknown, and yet well known; as dying, and, behold,
we live; as chastened, and not killed; *10* As sorrowful, yet alway
rejoicing; as poor, yet making many rich; as having nothing, and yet
possessing all things.

## 6వ అధ్యాయము

### క్రైస్తవుల ప్రేమను గూర్చి పౌలు మనవి

కాగా మేమాయన తోడి పనివారమై మీరు పొందిన దేవుని కృపను వ్యర్థము చేసుకొనవద్దని
మిమ్మును వేడుకొనుచున్నాము. 2 అనుకూల సమయమందు నీ మొరనాలకించితిని; రక్షణ
దినమందు నిన్ను ఆదుకొంటిని అని ఆయన చెప్పుచున్నాడు కదా, ఇదిగో ఇప్పుడే మిక్కిలి
అనుకూల సమయము, ఇదిగో ఇదే రక్షణదినము. 3 మాపరిచర్య నిందింపబడకుండు
నిమిత్తము ఏ విషయములోనైనను అభ్యంతరమేమియు కలుగజేయక, 4 శ్రమలయందును,
ఇబ్బందులయందును, ఇరుకులమందును, 5 దెబ్బలయందును, చెరసాలలోను అల్లరులలోను
ప్రయాసములలోను జాగరములలోను ఉపవాసములలోను, మిగుల ఓర్పుగలవారమై 6
పవిత్రతతోను, జ్ఞానముతోను, దీర్ఘశాంతముతోను, దయతోను పరిశుద్ధాత్మవలనను
నిష్కపటమైన ప్రేమతోను 7 సత్య వాక్యము చెప్పుట వలనను దేవుని బలమువలనను,



36



కుడియెడమల నీతి ఆయుధములు కలిగి, 8 ఘనతా ఘనతలవలనను సుకీర్తి దుష్కీర్తులవలనను,
దేవుని పరిచారకులమై యుండి అన్ని స్థితులలో మమ్మును మేమే మెప్పించుకొనుచున్నాము.
9 మేము మోసగాంండ్ర మైనట్లుండియు సత్యవంతులము. తెలియబడని వారమనట్లుండియు
బాగుగా తెలియబడిన వారము; 10 చనిపోవుచున్న వారమైనట్లుండియు, ఇదిగో బ్రతుకు
చున్నవారము. శిక్షింపబడినవారమైనట్లుండియు చంపబడనివారము. దుఃఖపడిన
వారమైనట్లుండియు ఎల్లప్పుడు సంతోషించువారము. దరిద్రులమైనట్లుండియు అనేకులకు
ఐశ్వర్యము కలిగించువారము; ఏమియు లేనివారమైనట్లుండియు సమస్తమును కలిగిన వారము.

*The gospel is a word of grace sounding in our ears. The gospel day is a day of salvation, the means of grace the means of salvation, the offers of the gospel the offers of salvation, and the present time the proper time to accept these offers. The morrow is none of ours: we know not what will be on the morrow, nor where we shall be. We now enjoy a day of grace; then let all be careful not to neglect it. Ministers of the gospel should look upon themselves as God's servants, and act in every thing suitably to that character.*

*By affection for them, And by earnest concern, that they might have no fellowship with unbelievers and idolaters. (11-18)* O ye
Corinthians, our mouth is open unto you, our heart is enlarged. *12* Ye
are not straitened in us, but ye are straitened in your own bowels.
*13* Now for a recompence in the same, (I speak as unto my children,)
be ye also enlarged. *14* Be ye not unequally yoked together with
unbelievers: for what fellowship hath righteousness with
unrighteousness? and what communion hath light with darkness?
*15* And what concord hath Christ with Belial? or what part hath he
that believeth with an infidel? *16* And what agreement hath the temple
of God with idols? for ye are the temple of the living God; as God hath
said, I will dwell in them, and walk in them; and I will be their God,
and they shall be my people. *17* Wherefore come out from among them,
and be ye separate, saith the Lord, and touch not the unclean thing;
and I will receive you, *18* And will be a Father unto you, and ye shall
be my sons and daughters, saith the Lord Almighty.

11 ఓ కొరింథీయులారా, అరమర లేకుండా మీతో మాటలాడుచున్నాను, మా
హృదయము విశాలపరచబడియున్నది. 12 మీ యెడల మా అంతఃకరణము సంకుచితమై
యుండలేదు. కాని మీ అంతఃకరణమే సంకుచితమై యున్నది. 13 మీ యెడల మాకున్న
అంతఃకరణమునకు ప్రతిఫలముగా మీరును మీ హృదయములను విశాలపరచుకొనుడి.
మీరు నా పిల్లలని మీతో ఈలాగు చెప్పుచున్నాను.

### అవిశ్వాసులతో స్నేహము కూడదని పౌలు హెచ్చరిక

14 మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము?
వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? 15 క్రీస్తుకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసితో
విశ్వాసికి పాలెక్కడిది? 16 దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక?
17 మనము జీవము గల దేవుని ఆలయమై యున్నాము. అందువలన దేవుడీలాగు

సెలవిచ్చుచున్నాడు– 18 నేను వారిలో నివసించి సంచరించెదను; నేను వారి దేవుడనై యుందును. వారు నా ప్రజలై యుందురు కావున మీరు వారి మధ్య నుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి. అపవిత్రమైన దానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు. మరియు నేను మిమ్మును చేర్చుకొందును, మీకు తండ్రినైయుందును. మీరు నాకు కుమారులును కుమార్తెలునై యుందురని సర్వశక్తి గల ప్రభువు చెప్పుచున్నాడు.

*It is wrong for believers to join with the wicked and profane. The word unbeliever applies to all destitute of true faith. True pastors will caution their beloved children in the gospel, not to be unequally yoked. The fatal effects of neglecting Scripture precepts as to marriages clearly appear. Instead of a help meet, the union brings a snare. Those whose cross it is to be unequally united, without their wilful fault, may expect consolation under it; but when believers enter into such unions, against the express warnings of God's word, they must expect must distress.*

## II CORINTHIANS 7

*An exhortation to holiness, and the whole church entreated to bear affection to the apostle. (1-4)* Having therefore these promises, dearly beloved, let us cleanse ourselves from all filthiness of the flesh and spirit, perfecting holiness in the fear of God. *2* Receive us; we have wronged no man, we have corrupted no man, we have defrauded no man. *3* I speak not this to condemn you: for I have said before, that ye are in our hearts to die and live with you. *4* Great is my boldness of speech toward you, great is my glorying of you: I am filled with comfort, I am exceeding joyful in all our tribulation.

## 7వ అధ్యాయము

ప్రియులారా, మనకు ఈ వాగ్దానములు ఉన్నవి గనుక దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తి చేసుకొనుచు శరీరమునకు ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందము. 2 మమ్మును మీ హృదయములలో చేర్చు కొనుడి. మేమెవరికిని అన్యాయము చేయలేదు, ఎవరిని చెరుపలేదు. ఎవనిని మోసము చేయలేదు. 3 మీకు శిక్షావిధి కలుగవలెనని నేను ఈలాగు చెప్పలేదు. చనిపోయిన గాని జీవించిన గాని మీరును మేమును కూడ ఉండవలెననియు, మీరు మా హృదయములలో యున్నారనియు నేను లోగడ చెప్పితిని గదా? 4 మీ యెడల నేను బహు ధైర్యముగా మాట్లాడుచున్నాను. మిమ్మును గూర్చి నాకు చాల అతిశయము కలదు, ఆదరణతో నిండుకొని యున్నాను, మా శ్రమ అంతటికి మించిన అత్యధికమైన ఆనందముతో ఉప్పొంగుచున్నాము.

*The promises of God are strong reasons for us to follow after holiness; we must cleanse ourselves from all filthiness of flesh and spirit. If we hope in God as our Father, we must seek to be holy as he is holy, and perfect as our Father in heaven. His grace, by the influences of his Spirit, alone can purify, but holiness should be the object of our constant prayers.*

*He rejoiced in their sorrowing to repentance. (5-11)* For, when we were come into Macedonia, our flesh had no rest, but we were troubled on every side; without were fightings, within were fears. *6* Nevertheless







God, that comforteth those that are cast down, comforted us by the coming of Titus; *7* And not by his coming only, but by the consolation wherewith he was comforted in you, when he told us your earnest desire, your mourning, your fervent mind toward me; so that I rejoiced the more. *8* For though I made you sorry with a letter, I do not repent, though I did repent: for I perceive that the same epistle hath made you sorry, though it were but for a season. *9* Now I rejoice, not that ye were made sorry, but that ye sorrowed to repentance: for ye were made sorry after a godly manner, that ye might receive damage by us in nothing. *10* For godly sorrow worketh repentance to salvation not to be repented of: but the sorrow of the world worketh death. *11* For behold this selfsame thing, that ye sorrowed after a godly sort, what carefulness it wrought in you, yea, what clearing of yourselves, yea, what indignation, yea, what fear, yea, what vehement desire, yea, what zeal, yea, what revenge! In all things ye have approved yourselves to be clear in this matter.

5 మేము మాసిదోనియకు వచ్చినప్పుడును మా శరీరము ఏ మాత్రమును విశ్రాంతి పొందలేదు. ఎటుపోయినను మాకు శ్రమయే కలిగెను. వెలుపట పోరాటమును లోపల భయములు ఉండెను, 6 అయినను దీనులను ఆదరించు దేవుడు తీతు రాక వలన మమ్మును ఆదరించెను. 7 తీతు రాక వలన మాత్రమే కాకుండ అతడు మీ అత్యభిలాషను మీ అంగలార్పును నా విషయమై మీకు కలిగిన అత్యాసక్తిని మాకు తెలుపుచు, తాను మీ విషయమై పొందిన ఆదరణ వలన కూడ మమ్మును ఆదరించెను గనుక నేను మరి ఎక్కువగా సంతోషించితిని. 8 నేను వ్రాసిన పత్రిక వలన మిమ్మును దుఃఖపెట్టినందున విచారపడను. నాకు విచారము కలిగినను ఆ పత్రిక మిమ్ములను స్వల్ప కాలము మట్టుకే దుఃఖ పెట్టెనని తెలిసికొనియున్నాను. 9 మీరు దుఃఖపడితిరని సంతోషించుట లేదు గాని మీరు దుఃఖ పడి మారుమనస్సు పొందితిరని ఇప్పుడు సంతోషించుచున్నాను. ఏలయనగా ఏ విషయములోనైనను మా వలన మీరు నష్టము పొందకుండుటకై దైవచిత్తానుసారముగ దుఃఖపడితిని. 10 దైవచిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారుమనస్సును కలుగజేయును; ఈ మారుమనస్సు దు:ఖమును పుట్టించదు. అయితే లోక సంబంధమైన దుఃఖము మరణమును కలుగజేయును. 11 మీరు దేవుని చిత్త ప్రకారము పొందిన ఈ దుఃఖము ఎట్టి జాగ్రత్తను ఎట్టి దోష నివారణకైన ప్రతివాదమును ఎట్టి ఆగ్రహమును ఎట్టి భయమును, ఎట్టి అభిలాషను ఎట్టి ఆసక్తిని ఎట్టి ప్రతిదండనను మీలో పుట్టించెనో చూడుడి. ఆ కార్యమును గూర్చి సమస్త విషయములలోను మీరు నిర్దోషులైయున్నారని రుజువు పరచుకొంటిరి.

*There were fightings without, or continual contentions with, and opposition from Jews and Gentiles; and there were fears within, and great concern for such as had embraced the Christian faith. But God comforts those who are cast down. We should look above and beyond all means and instruments, to God, as the author of all the consolation and good we enjoy. Sorrow according to the will of God, tending to the glory of God, and wrought by the Spirit of God, renders the heart humble, contrite, submissive, disposed to mortify every sin, and to walk in newness of life. And this repentance is connected with saving faith in Christ, and an interest in his atonement. There is a great difference between this sorrow of a godly sort, and the*

*sorrow of the world. The happy fruits of true repentance are mentioned. Where the heart is changed, the life and actions will be changed.*

*And in the comfort they and Titus had together. (12-16)* Wherefore, though I wrote unto you, I did it not for his cause that had done the wrong, nor for his cause that suffered wrong, but that our care for you in the sight of God might appear unto you. *13* Therefore we were comforted in your comfort: yea, and exceedingly the more joyed we for the joy of Titus, because his spirit was refreshed by you all. *14* For if I have boasted any thing to him of you, I am not ashamed; but as we spake all things to you in truth, even so our boasting, which I made before Titus, is found a truth. *15* And his inward affection is more abundant toward you, whilst he remembereth the obedience of you all, how with fear and trembling ye received him. *16* I rejoice therefore that I have confidence in you in all things..

12 నేను మీకు వ్రాసినను ఆ దుష్కార్యము చేసిన వాని నిమిత్తము వ్రాయలేదు, వాని వలన అన్యాయము పొందిన వాని నిమిత్తమైనను వ్రాయలేదు, నా యెడల మీకున్న ఆసక్తి దేవుని యెదుట, మీ మధ్య బాహాటమగుటకే వ్రాసితిని. 13 ఇందుచేత మేము ఆదరింపబడితిమి. అంతేకాదు. మాకు ఈ ఆదరణ కలిగినప్పుడు తీతు యొక్క ఆత్మ మీయందరివలన విశ్రాంతి పొందినందున అతని సంతోషమును చూచి మరి ఎక్కువగా మేమును సంతోషించితిమి. 14 ఏలయనగా, నేనతని యెదుట మీ విషయమై ఏ అతిశయపు మాటలు చెప్పినను నేను సిగ్గుపరచబడలేదు, మేమేలాగు అన్నిటినీ మీతో నిజముగా చెప్పితిమో ఆలాగే మేము తీతు ఎదుట మీ విషయమై చెప్పిన అతిశయపు మాటలు నిజమని కనబడెను. 15 మరియు, మీరు భయముతోను వణకుతోను తనను చేర్చుకొంటిరని అతడు మీ యందరి విధేయతను జ్ఞాపకము చేసుకొనుచుండగా అతని అంతఃకరణము మరి ఎక్కువగా మీ యెడల ఉన్నది. 16 ప్రతి విషయములోను మీ వలన నాకు ధైర్యము కలుగుచున్నది గనుక సంతోషించుచున్నాను.

*The apostle was not disappointed concerning them, which he signified to Titus; and he could with joy declare the confidence he had in them for the time to come. Here see the duties of a pastor and of his flock; the latter must lighten the troubles of the pastoral office, by respect and obedience; the former make a due return by his care of them, and cherish the flock by testimonies of satisfaction, joy, and tenderness.*

## II CORINTHIANS 8

*The apostle reminds them of charitable contributions for the poor saints. (1-6)* Moreover, brethren, we do you to wit of the grace of God bestowed on the churches of Macedonia; *2* How that in a great trial of affliction the abundance of their joy and their deep poverty abounded unto the riches of their liberality. *3* For to their power, I bear record, yea, and beyond their power they were willing of themselves; *4* Praying us with much intreaty that we would receive the gift, and take upon us the fellowship of the ministering to the saints. *5* And this they did, not as we hoped, but first gave their own selves to the Lord, and unto







us by the will of God. *6* Insomuch that we desired Titus, that as he had begun, so he would also finish in you the same grace also.

## 8వ అధ్యాయము

### యెరూషలేములోని బీదలకొరకైన చందా

సహోదరులారా, మాసిదోనియ సంఘములకు అనుగ్రహింపబడియున్న దేవుని కృపను గూర్చి మీకు తెలియజేయుచున్నాము. 2 ఏలాగనగా, వారు బహు శ్రమ వలన పరీక్షింపబడగా, అత్యధికముగా సంతోషించితిరి. మరియు వారు నిరుపేదలైనను వారి దాతృత్వము బహుగా విస్తరించెను. 3 ఈ కృప విషయములోను, పరిశుద్ధుల కొరకైన పరిచర్యలో పాలు పొందు విషయములోను, 4 మనఃపూర్వకముగా మమ్మును వేడుకొనుచు వారు తమ సామర్థ్యము కొలదియే గాక సామర్థ్యముకంటె ఎక్కువగాను తమంతట తామే ఇచ్చిరని మీకు సాక్ష్య మిచ్చుచున్నాను. 5 ఇదియు గాక మొదట ప్రభువునకును, దేవుని చిత్తము వలన మాకును, తమ్మును తామే అప్పగించుకొనిరి. ఇంతగా చేయుదురని మేమనుకొనలేదు. 6 కావున తీతు ఈ కృపను ఏలాగు పూర్వము మొదలుపెట్టెనో ఆలాగున దానిని మీలో సంపూర్ణము చేయుమని మేమతనిని వేడుకొంటిమి.

*The grace of God must be owned as the root and fountain of all the good in us, or done by us, at any time. It is great grace and favour from God, if we are made useful to others, and forward to any good work. He commends the charity of the Macedonians. So far from needing that Paul should urge them, they prayed him to receive the gift. Whatever we use or lay out for God, it is only giving him what is his own. All we give for charitable uses, will not be accepted of God, nor turn to our advantage, unless we first give ourselves to the Lord.*

*Enforces this by their gifts, and by the love and grace of Christ. (7-9)* Therefore, as ye abound in every thing, in faith, and utterance, and knowledge, and in all diligence, and in your love to us, see that ye abound in this grace also. *8* I speak not by commandment, but by occasion of the forwardness of others, and to prove the sincerity of your love. *9* For ye know the grace of our Lord Jesus Christ, that, though he was rich, yet for your sakes he became poor, that ye through his poverty might be rich.

7 మీరు ప్రతివిషయములో అనగా విశ్వాసమందును, ఉపదేశమందును, జ్ఞానమందును, సమస్త జాగ్రత్తయందును, మీకు మాయెడల నున్న ప్రేమయందును, ఏలాగు అభివృద్ధి పొందుచున్నారో ఆలాగే మీరు ఈ కృపయందు కూడా అభివృద్ధి పొందునట్లు చూచుకొనుడి.

### యేసుని గూర్చి సాదృశ్యము

8 ఆజ్ఞాపూర్వకముగా మీతో చెప్పుటలేదు. ఇతరుల జాగ్రత్తను మీకు చూపుట చేత మీ ప్రేమ ఎంత యథార్థమైనదో పరీక్షింపవలెనని చెప్పుచున్నాను. 9 మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు కృపను ఎరుగుదురు గదా? ఆయన ధనవంతుడై యుండియు మీరు తన దారిద్ర్యము వలన ధనవంతులు కావలెనని, మీ నిమిత్తము దరిద్రుడాయెను.

*Faith is the root; and as without faith it is not possible to please God, hebrews 11:6 , so those who abound in faith, will abound in other graces and good works also; and this will work and show itself by love. Great talkers are not always the best doers; but these Corinthians were diligent to do, as well as to know and talk well.*

*By the willingness they had shown to this good work. (10-15)* *10* And herein I give my advice: for this is expedient for you, who have begun before, not only to do, but also to be forward a year ago. *11* Now therefore perform the doing of it; that as there was a readiness to will, so there may be a performance also out of that which ye have. *12* For if there be first a willing mind, it is accepted according to that a man hath, and not according to that he hath not. *13* For I mean not that other men be eased, and ye burdened: *14* But by an equality, that now at this time your abundance may be a supply for their want, that their abundance also may be a supply for your want: that there may be equality: *15* As it is written, He that had gathered much had nothing over; and he that had gathered little had no lack.

10 ఇందును గూర్చి నా తాత్పర్యము చెప్పుచున్నాను. సంవత్సరము క్రిందటనే ఈ కార్యము చేయుట యందే కాక చేయతల పెట్టుటయందు కూడ మొదటి వారై యుండిన మీకు మేలు. 11 కావున తలపెట్టుటకు సిద్ధమైన మనసు మీలో ఏలాగు కలిగెనో ఆలాగే మీ కలిమి కొలది సంపూర్తియగునట్లు మీరు ఆ కార్యమును ఇప్పుడు నెరవేర్చుడి.

12 మొదట ఒకడు సిద్ధమైన మనస్సు కలిగియుంటే శక్తికిమించి కాదు గాని, కలిమి కొలదియే ఇచ్చినది ప్రీతికరమగును. 13 ఇతరులకు తేలిక గాను, మీకు భారముగాను యుండవలెనని ఇది చెప్పుటలేదు గాని, 14 హెచ్చుగా కూర్చుకొనిన వానికి ఎక్కువ మిగలలేదనియు, తక్కువగా కూర్చుకొనిన వానికి తక్కువ కాలేదనియు వ్రాయబడిన ప్రకారము, అందరికి సమానముగా ఉండు నిమిత్తము ప్రస్తుతమందు మీ సమృద్ధి వారి అక్కరకును, 15 మరియొకప్పుడు వారి సమృద్ధి మీ అక్కరకును సహాయమై యుండవలెనని, ఈలాగు చెప్పుచున్నాను.

*Good purposes are like buds and blossoms, pleasant to behold, and give hopes of good fruit; but they are lost, and signify nothing without good deeds. Good beginnings are well; but we lose the benefit, unless there is perseverance. When men purpose that which is good, and endeavour, according to their ability, to perform also, God will not reject them for what it is not in their power to do.*

*He recommends Titus to them. (16-24)*But thanks be to God, which put the same earnest care into the heart of Titus for you. *17* For indeed he accepted the exhortation; but being more forward, of his own accord he went unto you. *18* And we have sent with him the brother, whose praise is in the gospel throughout all the churches; *19* And not that only, but who was also chosen of the churches to travel with us with this grace, which is administered by us to the glory of the same Lord, and declaration of your ready mind: *20* Avoiding this, that no man should blame us in this abundance which is administered by us: *21* Providing for honest things, not only in the sight of the Lord, but also in the sight of men. *22* And we have sent with them our brother, whom we have oftentimes proved diligent in many things, but now







much more diligent, upon the great confidence which I have in you. *23* Whether any do enquire of Titus, he is my partner and fellowhelper concerning you: or our brethren be enquired of, they are the messengers of the churches, and the glory of Christ. *24* Wherefore shew ye to them, and before the churches, the proof of your love, and of our boasting on your behalf.

### తీతును మరికొందరును కొరింథునకు పంపబడుట

16 మీ విషయమై నాకు కలిగిన ఈ ఆసక్తినే తీతు హృదయములో పుట్టించిన దేవునికి స్తోత్రము. 17 అతడు నా హెచ్చరికను అంగీకరించెను గాని, అతనికే విశేషాసక్తి కలిగినందున తన యిష్టము చొప్పుననే మీ యొద్దకు బయలుదేరివచ్చుచున్నాడు. 18 మరియు సువార్త విషయము సంఘములన్నిటిలో ప్రసిద్ధి చెందిన సహోదరుని అతనితో కూడ పంపుచున్నాము. 19 అంతేకాక మన ప్రభువునకు మహిమ కలుగు నిమిత్తమును మా సిద్ధమైన మనస్సు కనుపరచు నిమిత్తమును ఈ ఉపకార ద్రవ్యము విషయమై, పరిచారకులమైన మాతో కూడ అతడు ప్రయాణము చేయవలెనని సంఘములు వారతనిని ఏర్పరచు కొనిరి. 20 మరియు మేమింత విస్తారమైన ధర్మము విషయమై, పరిచారకులమై యున్నాము గనుక దానిని గూర్చి మా మీద ఎవడును తప్పు మోపకుండ మేము జాగ్రత్తగా చూచుకొనుచు అతనిని పంపుచున్నాము. 21 ఏలయనగా, ప్రభువు దృష్టియందు మాత్రమే గాక మనుష్యుల దృష్టి యందును యోగ్యమైన వాటిని గూర్చి శ్రద్ధగా ఆలోచించు కొనుచున్నాము. 22 మరియు వారితో కూడ మేము మా సహోదరుని పంపుచున్నాము. చాల సంగతులలో అనేక పర్యాయములు అతనిని పరీక్షించి అతడు ఆసక్తి గలవాడనియు, ఇప్పుడును మీ యెడల అతనికి కలిగిన విశేషమైన నమ్మికవలన మరి ఎక్కువైన ఆసక్తి గలవాడనియు తెలిసి కొనియున్నాము. 23 తీతు ఎవరని ఎవరైనా అడిగినయెడల, అతడు నా పాలివాడును మీ విషయములో నా జత పనివాడునై యున్నాడనియు మన సహోదరులెవరిని అడిగిన యెడల వారు సంఘముల దూతలును అపొస్తలులును క్రీస్తు మహిమయునై యున్నారనియు నేను చెప్పుచున్నాను. 24 కాబట్టి మీ ప్రేమ యథార్థమైనదనియు మీ విషయమైన మా అతిశయము వ్యర్థము కాదనియు వారికి సంఘముల యెదుట కనపరచుడి.

*The apostle commends the brethren sent to collect their charity, that it might be known who they were, and how safely they might be trusted. It is the duty of all Christians to act prudently; to hinder, as far as we can, all unjust suspicions. It is needful, in the first place, to act uprightly in the sight of God, but things honest in the sight of men should also be attended to.*

## II CORINTHIANS 9

*The reason for sending Titus to collect their alms. (1-5)* For as touching the ministering to the saints, it is superfluous for me to write to you: *2* For I know the forwardness of your mind, for which I boast of you to them of Macedonia, that Achaia was ready a year ago; and your zeal hath provoked very many. *3* Yet have I sent the brethren, lest our boasting of you should be in vain in this behalf; that, as I said, ye may be ready: *4* Lest haply if they of Macedonia come with me, and find

